క్లుప్తంగా

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



నకరికల్లు: త్రైత సిద్ధాంత భగవద్గీత పఠనంతో ఆత్మజ్ఞానం సాక్షాత్కరిస్తుందని ఇందూ జ్ఞానవేదిక చిలుకలూరిపేట కమిటీ అధ్యక్షుడు యద్దనపూడి వీరాంజనేయులు పేర్కొన్నారు. మండలంలోని దేచవరం, రూపెనగుంట్ల గ్రామాల్లో త్రైత సిద్ధాంతం – ప్రభోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సత్యమైన ఆధ్యాత్మిక జ్ఞానాన్ని త్రైతసిద్ధాంత భగవద్గీత ద్వారా పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో యద్దనపూడి విజయలక్ష్మి, చిర్రా వెంకటరామిరెడ్డి, గంగయ్య, సామ్రాజ్యమ్మ,సతీష్, భానుప్రకాష్ పాల్గొన్నారు.

192 మందికి ఉచిత కంటి పరీక్షలు



నకరికల్లు: సేవా కార్యక్రమాల్లో దాతల పాత్ర అభినందనీయమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి అన్నారు. చల్లగుండ్ల గ్రామానికి చెందిన కొత్త లక్ష్మీనారాయణ, లక్ష్మీకాంతమ్మ జ్ఞాపకార్థం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో శంకర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. 192 మందికి వైద్య పరీక్షలు చేసి, 97మందికి కంటి శుక్లా శస్త్ర చికిత్స అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, దుదేకుల బాషా, సర్పంచ్ పరసా అంజమ్మ, కొత్త సూర్యప్రకాశరావు, సంగుల మల్లికార్జున, కొత్త ప్రశాంత్, కోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలు



సత్తెనపల్లి: నందిగామ వేంకటేశ్వర స్వామి ఆలయ 29వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ఈ సందర్భంగా వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామివారికి పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. శ్రీ సీతారామాంజనేయ భక్త సమాజం వారిచే సంకీర్తన చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

చేతి పంపు ప్రారంభం



తొండపి(ముప్పాళ్ళ): తొండపి గ్రామంలోని యానాదుల కాలనీలో వియాత్నం దేశానికి చెందిన బౌద్ధ సంఘం ఆర్థిక సహకారంతో చేతిపంపును ఆదివారం ప్రారంభించారు. సుమారు రూ.40వేలతో ఏర్పాటు చేసిన చేతి పంపు వద్ద బౌద్ధ మంగళ స్తుతి పారాయణం చేసి, శాంతిని కాంక్షించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు బౌద్ధ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది పి.పాములయ్య, డాక్టర్ కె.నాగేశ్వరరావు, ఎం.సాంబశివరావు, బి.రవి చంద్రారెడ్డి, చల్లాశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

'గురకులం'లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

విజయపురిసౌత్: స్థానిక బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశానికి ఈ నెల 24 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ లక్ష్మీరాజ్యం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో 80, బైపీసీ-40, ఎంపీసీ-40 సీట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. 5వ తరగతికి ఏప్రిల్ 23న ఉదయం 10 నుంచి 12గంటల వరకు, ఇంటర్మీడియట్‌కు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

వినుకొండ(నూజెండ్ల): స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని అంబేడ్కర్ గురుకుల పాఠశాల (బాలికలు)లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి.వెంకటమ్మ తెలిపారు. ఈ నెల 24వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 23న ఉదయం 10గంటలకు తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని ఆమె కోరారు.

ప్రతి గుండెకు అండ.. వైఎస్సార్ సీపీ జెండా

- ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- వైఎస్సార్ విగ్రహాలకు నేతల నివాళి..
- భారీ కేకులు కట్ చేసి.. పార్టీ శ్రేణుల సంబరాలు


సత్తెనపల్లి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సత్తెనపల్లి: అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆశయాలు, సంక్షేమమే అజెండాగా, ప్రతి గుండెకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా అండగా నిలిచిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబూరావు అన్నారు. ఆదివారం వైఎస్ఆర్ సీపీ 13వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆదేశాల మేరకు పట్టణంలోని వైఎస్ఆర్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ఆయను పాల్గొని మాట్లాడారు. కార్యాలయం ఎదుట పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు నేతలు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. సమావేశంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్, రూరల్ పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమ రావు , పల్నాడు జిల్లా వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ గజ్జల నాగభూషణ్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యుడు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వరావు నాయక్, పాకాలపాడు సొసైటీ అధ్యక్షులు కొర్లకుంట్ల వెంకటేశ్వర్లు, ధూళిపాళ్ల సొసైటీ బ్యాంకు అధ్యక్షుడు నల్లబోతు శివనారాయణ, కో-ఆప్షన్ మెంబర్ షేక్ మౌలాలి, నాయకులు తోట వెంకటేశ్వరావు, అవ్వారు శ్రీను, షేక్ ఈసా, పెద్దింటి వెంకటేశ్వర్లు, చిలుకా జయపాల్, ఎస్ఎం యూనస్, షేక్ గని, ఆకుల హనుమంతురావు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 13, 16, 19, 30 వార్డుల్లో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. కౌన్సిలర్ అవ్వారు శ్రీనివాసరావు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు యసారపు విజయ్‌కుమార్(బాబు), నాయకులు అనుముల శ్రీనివాసరావు, గంజి శ్రీనివాసరావు, అనుముల శ్రీనివాసరావు, పసులేటి సీతయ్య ,కారుమంచి కొండయ్య, సచివాలయం కన్వీనర్ చేవురి చిన్నా, స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ జాడ కాలేభు తదితరులు పాల్గొన్నారు. 30వ వార్డ్ ఇన్‌చార్జి ఉల్లంగుల జయలక్ష్మి ప్రసాద్ బాబు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ఏఎంసీ చైర్మన్ చైర్మన్ పెండెం బాబురావు , మున్సిపల్ వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వర నాయక్, నాయకులు నారాయణ, ఆకుల హనుమంతరావు, కొనతం స్వాతి, జూపల్లి పాల్ పాల్గొన్నారు. 13,16 వార్డుల్లో నాయకులు బండి మల్లికార్జున రెడ్డి, నందిగం ఆదాం ఆధ్వర్యంలో రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చాలుకా రమణయ్య, గృహసారదులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, పాల్గొన్నారు.

నకరికల్లు: వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి పార్టీశ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ పరసా అంజమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు జూనెబోయిన హరీష్, మండల ఉపాధ్యక్షుడు మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, దూదేకుల హుస్సేన్‌బీ బాషా, మండల కో-ఆప్షన్ సభ్యుడు డాక్టర్ షేక్.హుస్సేన్, వంగా రాజారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ మురికిపూడి నాగేశ్వరరావు, మారెళ్ల శ్రీనివాసరావు, శాగం చంద్రశేఖర్‌రెడ్డి, రుసుం శ్రీనివాసరావు, గుంటూరు ఖాదర్, సలీల్, కేసరి నర్సింహారెడ్డి, అరవ నాగేశ్వరరావు, తిరుమలశెట్టి సాంబయ్య, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, మద్దం సురేష్, జూపల్లి మోషె పాల్గొన్నారు.

అచ్చంపేట: జెడ్పీటీసీ విజయప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో అచ్చంపేటలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. స్వీట్స్ పంచుకున్నారు. మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, ఎంపీపీ భూక్యా కృష్ణా నాయక్, సర్పంచ్ కంబాల వీరబాబు, ఉప సర్పంచ్ షేక్ జాని, లిడ్‌క్యాప్ డైరెక్టర్ ఎక్కిరాల మురళి, ఉప ఎంపీపీ గంగసాని బాబు, తెల్లమేకల నాగరాజు, వ్యవసాయ యూనివర్శిటీ మాజీ డైరెక్టర్ నెల్లూరి చంద్రబాబు, సొసైటీ మాజీ చైర్మన్ తుమ్మా చిన్నపరెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ అంబటి నారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సాతర్ల శ్రీనివాసరావు, మండల బీసీ నాయకులు షేక్ జాని, ఏఎంసీ డైరెక్టర్ మేకల శ్రీనివాసరావు, సర్పంచ్ మాబు సుభాని, జాన్‌పీరా, కోనూరు పార్టీ కన్వీనర్ పాగిళ్ల శ్రీనివాసరావు, ఎస్సీ నాయకులు సందెపోగు పున్నారావు, రామిశెట్టి రంగయ్య, ఉప్పు సాంబయ్య పాల్గొన్నారు.

అమరావతి: స్థానిక గంటలమ్మ చెట్టు సెంటర్‌లో వైఎస్సార్ సీపీ వ్యవస్థాపక దినోత్సవం మండల సచివాలయాల కన్వీనర్ భవిరిశెట్టి హనుమంతరావు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ వెంపా జ్వాలా లక్ష్మీనరసింహరావుతో కలిసి నేతలు వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీ కో-ఆప్షన్ మెంబర్ షేక్ హుష్మీ, మండల పార్టీ అధ్యక్షుడు మంగిశెట్టి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు మంగిశెట్టి కోటేశ్వరరావు, అలా లక్ష్మీనారాయణ, ఎండ్రాయి, మునగోడు సర్పంచ్‌లు నాయుడు రాంబాబు, బంకా విష్ణు ఉప సర్పంచ్ నిమ్మా విజయ సాగర్‌బాబు, పార్టీనాయకులు నండూరి కరుణకుమార్, రోశిబాబు, అళ్ల శ్రీనివాసరెడ్డి, బ్రహ్మారెడ్డి, అలపాటి వీరయ్య పాల్గొన్నారు.

రాజుపాలెం: రాజుపాలెంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ జెండాను మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, సర్పంచ్ పులిబండ్ల అశోక్ ఆవిష్కరించారు. పులిచింతల నిర్వాసిత కేంద్రంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి చంద్రమౌళి, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీత శ్రీనివాసరెడ్డి, జీడీసీఎంసీ డైరెక్టర్ పాలవాయి ఆదినారాయణ, సర్పంచ్ సాని కొమ్ము వెంకటసుబ్బమ్మ శ్రీనివాసరడ్డి, గణపవరం సర్పంచ్ గన్నుపల్లి వెంకటరమణ బుల్లిబాబు, ఆర్‌బీకే సలహా మండలి చైర్మన్ కేదారి నాగేశ్వరరావు, చెవులస్వామి, దేవిరెడ్డి లక్ష్మిరెడ్డి, ప్రత్తి శ్రీనివాసరావు, అన్నపురెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, తోట రఘునాథరావు, ఏఎంసీ డైరెక్టర్ నిమ్మకాయల వీరాంజనేయులు, జెట్టి పెద్ద కొండయ్య పాల్గొన్నారు.


క్రోసూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో..

ముప్పాళ్ళ: ముప్పాళ్ళ తహసీల్దార్ కార్యాలయం వద్దనున్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. పార్టీ నాయకులు ఎంజేఎం రామలింగారెడ్డి, శిరిగిరి గోపాలరావు, జేసీఎస్ మండల కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు అన్నపురెడ్డి సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ మధిర రామకృష్ణారెడ్డి, రంగారెడ్డి, పీలా లక్ష్మయ్య, మధిర వెంకటేశ్వరరెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, చక్కెర లక్ష్మీరెడ్డి, నాగార్జునరెడ్డి, వనమాలబ్రహ్మారెడ్డి, బత్తులకనకం, గద్దలకృపారావు పాల్గొన్నారు.

క్రోసూరు: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ వేడుకలు క్రోసూరు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, వైస్ చైర్మన్ గార్లపాటి దాసు, ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ షేక్ జమీలా నాలుగు రోడ్ల సెంటర్‌లోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. క్రోసూరు సొసైటీ అధ్యక్షుడు అనుముల కోటిరెడ్డి, మండలాధ్యక్షుడు వెలది అప్పారావు, సర్పంచ్ మల్లా చందమామ, నాయకులు పాశం శ్రీనివాసరెడ్డి, డాక్టర్ షరీఫ్, గంజినబోయిన శ్రీనివాసరావు, టి.అప్పిరెడ్డి, ఎంపీటీసీ వేణుగోపాలరెడ్డి, నారు శ్రీనివాసరెడ్డి, నల్లగొండ వెంకయ్య, చిలకాదాసయ్య తదితరులు పాల్గొన్నారు.


నకరికల్లులో కేక్ కట్ చేస్తున్న కన్వీనర్ భవనం రాఘవరెడ్డి


అచ్చంపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కటింగ్..


కేక్ కట్ చేస్తున్న మాజీ ఎంపీపీ జ్వాలా, మండల కన్వీనర్ భవిరిశెట్టి


రాజుపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళి


ముప్పాళ్ళలో వైఎస్సార్ విగ్రహం వద్ద వేడుకలు..

బెల్లంకొండలో..

బెల్లంకొండ: వైఎస్సార్ సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని నాగిరెడ్డిపాలెం, చంద్రాజుపాలెం, మాచాయపాలెం, పాపాయపాలెం, వెంకటాయపాలెం, మన్నెసుల్తాన్‌పాలెం, నందిరాజుపాలెం, వన్నాయపాలెం గ్రామాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు నేతలు నివాళులర్పించారు. పార్టీ జెండాను ఎగుర వేసి, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బెల్లంకొండలో ఎంపీపీ పద్మా వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు చింతారెడ్డి సాయిరెడ్డి, మర్రి ప్రసాదరెడ్డి, వైస్ ఎంపీపీలు అహ్మద్‌పాషా, మరియదాసు, కో-ఆప్షన్ మెంబర్ దరియా, సొసైటీ పర్సన్ ఇంచార్జ్ భద్రయ్య, ఏఎంసీ డైరెక్టర్లు బొడ్డుపల్లి రాము, తమ్మిశెట్టి శ్రీను, సర్పంచ్‌లు శేషిరెడ్డి, నరసింహనాయక్, రమణారెడ్డి, సైదయ్య, కంభంపాటి పాప, ఎంపీటీసీలు మర్రి శ్రీనివాసరెడ్డి, రేగులగడ్డ శ్రీను, నాయకులు చిట్టిబాబు, పమ్మి నర్సిరెడ్డి, బద్దూరి శ్రీనివాసరెడ్డి, మేకల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ పద్మా వెంకటేశ్వరరెడ్డి, పార్టీ నాయకులు

రోటరీ క్లబ్ విస్తృత సేవలు

సత్తెనపల్లి: రోటరీ క్లబ్ ద్వారా విస్తృత సేవలు అందించడమే లక్ష్యంగా రోటరీ 3,150 జిల్లా గవర్నర్ తాళ్ల రాజశేఖరరెడ్డి అన్నారు. సత్తెనపల్లి రోటరీ క్లబ్‌ను ఆదివారం ఆయన సందర్శించారు.. స్థానిక ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన సమావేశంలో రాజశేఖర్‌రెడ్డి మాట్లాడారు. రోటరీ క్లబ్ ద్వారా జాతీయస్థాయిలో సేవా కార్యక్రమాలు అందించడం జరుగుతుందన్నారు. దివ్యాంగులకు ట్రై సైకిల్స్, జైపూర్ లెగ్స్, ఇతర పనిముట్లు కావాలంటే రోటరీ క్లబ్ ప్రతినిధులను సంప్రదించాలన్నారు. డయాలసిస్ రోగులకు నరసరావుపేట, గుంటూరు తదితర ప్రభుత్వ ఆసుపత్రిల్లో సౌకర్యాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పది మంది పేదలకు దుప్పట్లు పంపిణీ, అనారోగ్యంతో బాధపడుచున్న వ్యక్తి కి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు పాయసం మహేష్ బాబు, జిల్లా సమన్వయకర్త బెల్లంకొండ నాగసాయి ప్రసాద్, ట్రెజరర్ స్వామినాథన్ బాల సుబ్రహ్మణ్యం, పాస్ట్ ప్రెసిడెంట్స్ పెరుమాళ్ల లక్ష్మీ శివన్నారాయణ, బాపతు శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ మాతంగి సాంబశివరావు, ఆంధ్రప్రదేశ్ కన్జ్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ప్రతినిధులు తుమ్మల వెంకటేష్, ఆవులమంద కమలాకర్, నర్రా పవన్‌కళ్యాణ్, మాతంగి రాహుల్ గౌతమ్, రేవంత్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.


దుప్పట్లు పంపిణీ చేస్తున్న రోటరీ గవర్నర్ రాజశేఖరరెడ్డి

చికిత్స పొందుతూ.. కౌలు రైతు మృతి

ఎర్రబాలెం(క్రోసూరు): అప్పులభారం మోయలేక..గత నెల ఆత్మహత్యకు యత్నించిన ఓ కౌలు రైతు చికిత్స పొందుతూ..గుంటూరు జీజీహెచ్‌లో ఆదివారం మృతి చెందాడు. ఎస్ఐ మణికృష్ణ వివరాల మేరకు.. మండలంలోని ఎర్రబాలెం గ్రామంలోని కౌలు రైతు ఏపూరి వీరాంజనేయులు(42) సాగు చేసిన పంటలు తెగుళ్లు సోకి నష్టపోయాడు. చేసిన అప్పులు పెరిగిపోయి తీర్చే దారిలేక మనస్థాపంతో గత నెల ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి పురుగు మందు తాగాడు. విషయాన్ని గుర్తించిన కుటుంబసభ్యులు సత్తెనపల్లిలోని ప్రైవేటు ఆసుపత్రికి అతనిని తరలించారు. అక్కడి నుంచి గుంటూరు జీజీహెచ్‌కు మెరుగైన చికిత్స కోసం తీసుకెళ్లారు. చికిత్స పొందుతున్న వీరాంజనేయులు ఆదివారం వేకువజామున మృతి చెందాడు. వీరాంజనేయులు తన తల్లిదండ్రుల ఎకరంతో పాటు మరో ఏడెకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. ఏటా మిర్చి, పత్తి సాగు చేస్తుంటాడు. రెండేళ్లుగా పంటతు దెబ్బతినడంతో తీవ్రంగా నష్టపోయాడు. దీంతో రూ.20లక్షల అప్పుల భారం పెరిగిపోయింది. అప్పులు తీర్చే మార్గం కనబడక పోవటంతో మనస్థాపానికి గురై పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నాడు. కుటుంబానికి దిక్కైన వీరాంజనేయులు మృతితో ఆకుటుంబం రోదనల మిన్నంటాయి. మృతుడి తండ్రి ఏపూరి కోటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.


వీరాంజనేయులు(ఫైల్)

జన సంద్రంగా జాతర

దుర్గి: మహిమాన్విత శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి జాతర ఆదివారం వైభవంగా నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన భక్తులు వేకువఝాము నుంచే అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. అమ్మవారికి పొంగళ్లు సమర్పించారు. ఆలయ అధికారులు పోలీసు శాఖ సిబ్బంది సమక్షంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మహిళలకు, చిన్నారులకు, వృద్ధులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాట్లు చేసి, అమ్మవారి దర్శనాన్ని రాత్రి వరకు కొనసాగించారు. దుర్గి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కపలవాయి శ్రీనివాసరావు, రామారావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు కాసుల ప్రసాద్ ఆధ్వర్యంలో అల్పాహారం భక్తులకు అందజేశారు. కారంపూడి మండలం ఇనపరాజుపల్లెకు చెందిన అద్దంకి మంత్రాలు కుటుంబ సభ్యులు అమ్మవారికి ఐదు క్వింటాల బియ్యాన్ని అందజేశారు. ఉదయం నుంచి మహా అన్నదాన కార్యక్రమం కొనసాగింది. ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నర్సింహబాబు, ప్రత్యేకాధికారి పి.సత్యనారాయణరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. మాచర్ల, పిడుగురాళ్లకు ప్రత్యేక బస్సులను ఆర్టీసీ అధికారులు నడిపారు. గురజాల డీఎస్పీ జయరాం ప్రసాద్ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంఘిక నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఓబులేశునిపల్లె నుంచి 14, అడిగొప్పల నుంచి 14, నరమాలపాడు నుంచి 4 కుంకుమ బండ్లు కోలాహలంగా తరలివచ్చాయి. పలు సేవా సంఘాలు భక్తులకు మజ్జిగ, పెరుగన్నం , పులిహోర పంపిణీ చేశాయి. సీఐ జయకుమార్, ఎస్ఐ సతీష్ పర్యవేక్షణలో పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.



దుకాణంలో అగ్ని ప్రమాదం

పిడుగురాళ్ల: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా తినుబండారాల దుకాణం పూర్తిగా దగ్ధమైన ఘటన పిడుగురాళ్ల పట్టణంలోని గుంటూరు బస్టాండ్ సెంటర్‌లో ఆదివారం జరిగింది. పట్టణంలోని కజ్జం రాజేష్‌కు చెందిన బిస్కెట్స్ ఇతర స్నాక్స్ ఉన్న దుకాణం ఆదివారం తెరవలేదు. మధ్యాహ్నం షాపు నుంచి పొగలు, మంటలు రావడంతో స్థానికులు రాజేష్‌కు విషయం చెప్పారు. పిడుగురాళ్ల ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో..వారు మంటలు అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. అప్పటికే దుకాణంలోని వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. సుమారు రూ.5 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగి ఉంటుందని బాధితుడు వాపోయాడు.

మద్యం మత్తులో ఎస్ఐపై ఫిర్యాదు

సత్తెనపల్లి: పట్టణ ఎస్ఐ రఘుపతి తన పట్ల దురుసుగా ప్రవర్తించారంటూ పట్టణానికి చెందిన బాలూనాయక్ అనేవ్యక్తి ఆదివారం రూమ్ డయల్ 100కు ఫిర్యాదు చేశాడు. పట్టణంలోని బాలూ నాయక్ కుటుంబ సభ్యుల మధ్య స్థల వివాదం నెలకొనడంతో ఆర్.దుర్గాబాయి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై చర్చిస్తుండగా బాలునాయక్ మద్యం సేవించి ఎస్ఐ రఘుపతిని ఏకవచనంతో సంబోధించడమే గాక కంట్రోల్‌రూమ్‌కు ఫిర్యాదు చేశాడు. దీని పై ఎస్ఐ రఘుపతిని సంప్రదించగా మద్యం సేవించి ఏకవచనంతో సంబోధించా డని, అయినప్పటికీ తాను ఓర్పు పట్టానన్నారు. ఇది ఇలా ఉంటే మద్యం మత్తులో తాను మాట్లాడనని, ఎస్ఐ రఘుపతి తన పట్ల ఎలాంటి దురుసుగా ప్రవర్తించలేదని బాలూనాయక్ అంగీకరించాడు.

కొనసాగిన అన్నప్రసాద వితరణ

సత్తెనపల్లి: భరతమాత అన్నప్రసాద వితరణలో భాగంగా నిరుపేదలకు భోజన ప్యాకెట్లు ఆదివారం పంపిణీ చేశారు. పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో చెపూరి సత్యనారాయణ పుణ్యతిథి సందర్భంగా కుమారుడు నాగేశ్వరరావు ఆర్థిక సహకారంతో వీటిని అందజేశారు. సత్తెనపల్లి పట్టణ బీజేపీ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ.. వ్యక్తి మృతి

చిలకలూరిపేట టౌన్: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లా మార్టూరు మండలం బొబ్బేపల్లి గ్రామానికి చెందిన నూతలపాటి సుబ్బరామయ్య(65) వ్యవసాయ పనులు చేస్తుంటారు. పురుగు మందుల కోసం ఈ నెల 7న ద్విచక్ర వాహనంపై చిలకలూరిపేటకు వచ్చారు. వాటిని కొనుగోలు చేసి తిరిగి వెళుతుండగా పసుమర్రు దాటిన తర్వాత కుక్క ఎదురు రావటంతో అదుపుతప్పి పడిపోయారు. గాయపడిన ఆయన్ను స్థానికులు పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం గుంటూరు జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. కుమారుడు వేణుబాబు ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

చాగంటివారిపాలెం(ముప్పాళ్ళ): వారంతా 57ఏళ్ల క్రితం చదువుకున్న విద్యార్థులు. తమ చిన్న నాటి మిత్రులను కలుసుకునేందుకు చాగంటివారిపాలెం శ్రీసాయిబాబా ఆలయ ఆవరణ వేదిక చేసుకున్నారు. సత్తెనపల్లిలోని శరభయ్యగుప్తా ఉన్నత పాఠశాలకు చెందిన 1966-69 బ్యాచ్ ఎస్ఎల్‌సీ విద్యార్థుల సమ్మేళం ఆదివారం జరిగింది. కరోనా కాలంలో మృత్యువాత పడ్డ 20 మంది తోటి మిత్రులను గుర్తు చేసుకొని, నివాళులర్పించారు. మొత్తం 50 విద్యార్థుల్లో 30 మంది హాజరయ్యారు. ఆలయ వ్యవస్థాపకుడు స్వర్గీయ మారూరి రామలింగారెడ్డిని స్మరించుకొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పాఠశాల పూర్వ విద్యార్థులు యెలినేడి పట్టాభిరామారావు, పోలిశెట్టి శివాజీ, కూనాగు సుబ్బారావు, అంచా జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

చిలకలూరిపేట టౌన్: శ్రామిక మహిళా పోరాటం స్ఫూర్తిగా తీసుకొని మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పి. దుర్గాభవాని చెప్పారు. ఏపీ మహిళా సమాఖ్య చిలకలూపేట ఏరియా సమితి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో బలిదానాలతో సాధించుకున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ప్రత్యేక స్థానం ఉందని చెప్పారు. ప్రస్తుతం సమాజంలో కుల,మత విద్వేషాల్ని రెచ్చగొడుతున్నారని, ఆయా శక్తుల పట్ల మహిళలు అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమళ్ల జయమ్మ, నరసరావుపేటకు చెందిన వైద్యురాలు డాక్టర్ సి. గౌతమి, సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ. మారుతీవరప్రసాద్, ఉమ్మడి గుంటూరు జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నాగభైరు సుబ్బాయమ్మ, సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, బి. లలిత కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్ధమాన గాయని బెల్లంకొండ భారతిని సన్మానించారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి దుర్గాభవాని

పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటు అభినందనీయం

మాచర్ల: మాచర్లలో పారిశ్రామిక అభివృద్ధికి వ్యాపారులు కృషి చేయడం అభినందనీయమని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. రాయవరం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రైస్ మిల్లును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, వైస్ చైర్మన్ పోలూరి నరసింహరావు, కౌన్సిలర్ పోలా శ్రీను, ఏఎంసీ చైర్మన్ కొత్తమాసు పాండు రంగారావు, డైరెక్టర్లు ఆత్మకూరి నారాయణ, గోళ్ళ జనార్దన్, మిల్లు నిర్వాహకులు గుండా వెంకటేశ్వర్లు, గుండా శ్రీను, బొడ్డు యల్లారావు, తొండపు శ్రీను, ప్రసాద్, కంభంపాటి అమర్ తదితరులున్నారు.


మిల్లును ప్రారంభిస్తున్న పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి